


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 25, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



## విపక్ష హోదా ఒకరిచ్చేది కాదు..ప్రజలే ఇవ్వాలి


## జగన్‌కు పవన్ కౌంటర్

వివరాలు 2లో..

# అభివృద్ధి,సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటు పాలన కొనసాగిస్తున్నాం

- గవర్నర్ అబ్దుల్ నజీర్
- గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు
- స్థానికసంస్థలు,నామినేటెడ్
- పోస్టుల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు
- ఏడాదికి 2 గ్యాస్ సిలిండర్లు ఉచితం
- రాయసీమలో ఇక కరవు ఉండదు
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి
- ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు
- మన బడి- మన భవిష్యత్తు ద్వారా స్కూల్స్‌లో మౌళిక వసతులు

వివరాలు 2లో..







# సౌరశక్తితో భారత్ సూపర్ పవర్

- ప్రధాని మోడీ
- సదస్సుకు ఆలస్యం-క్షమాపణ కోరిన మోడీ
- భారత్ వైపై ప్రపంచ దేశాల చూపులు
- సదస్సుకి 60దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు

**అక్షర విజేత, భోపాల్-మధ్యప్రదేశ్**

సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని అన్నారు ప్రధాని మోడీ. ఐక్యరాజ్య సమితికి చెందిన ఓ విభాగం విషయాన్ని వెల్లడించిందని చెప్పారు.. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొందని తెలిపారు.. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని అంటూ, అందుకే పలు దేశాలు సైతం ఇండియాను తమ వ్యాపార విస్తరణ కేంద్రంగా భారత్ కు వస్తున్నారని చెప్పారు.

-మిగతా 2లో

## గవర్నర్ ప్రసంగంలో పచ్చి అబద్దాలు చెప్పించారు

- హామీల అమలుపై ఎక్కడా స్పష్టత లేదు
- వైయస్ఆర్ సీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు భయపడుతున్నారు
- మాజీ మంత్రి ఆర్కే రోజా ఆగ్రహం





# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- తెలంగాణ, ఎపిలోని మొత్తం 10 స్థానాలకు ఎలక్షన్
- మార్చి 3వ తేది నుంచి నామినేషన్‌లు స్వీకరణ
- మార్చి 20వ తేదిన పోలింగ్ ,అదే రోజు కౌంటింగ్

**అక్షర విజేత,న్యూ ఢిల్లీ**

ఇప్పటికే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ స్థానాలకు ఈ నెల 27న పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో మరో ఎన్నికల నగారా మోగింది. ఈసారి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ స్థానాలకు పోరు జరగనుంది. తెలంగాణ, అంధ్రప్రదేశ్ లలో మొత్తం 10 స్థానాలకు జరగనున్న ఎన్నికలకు నేడు ఎన్నికల షెడ్యూల్ను సీఈసీ విడుదల చేసింది. మార్చి 29లోగా ఏపీలోని ఐదుగురు, తెలంగాణకు చెందిన ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ఈ ఎన్నికలకు నోటిపికేషన్ విడుదల చేసింది. మార్చి మూడో తేది నుంచి నామినేషన్ లు స్వీకరిస్తారు.. 10 వ తేది నామినేషన్ స్వీకరణకు ఆఖరు తేది. మార్చి 20వ తేదిన పోలింగ్ జరగనుంది..

-మిగతా 2లో

# తొలి రోజే రచ్చ

- గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్న వైసిపి
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్
- వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా పోడియంలో నిరసన
- 9 నెలలు అయింది.. సూపర్ సిక్స్ ఎక్కడ ?



**అక్షర విజేత,వెలగపూడి**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి ఉదయం ప్రారంభమయ్యాయి. తొలి రోజు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగాన్నికొనసాగిస్తున్నారు.గవర్నర్ ప్రసంగం ప్రారంభమైన వెంటనే వైసీపీ సభ్యులు నిసనన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని పోడియంలోకి వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించండని పోడియంలో నినాదాలు చేస్తున్నారు. ప్రజల గొంతుకను వినిపించాలంటే ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. జగన్, బొత్స సత్యనారాయణ మినహా మిగిలిన వైసీపీ

-మిగతా 2లో

## ఎన్డీఏ ప్రభుత్వంతోనే అభివృద్ధి...



వివరాలు 6లో..

## విపక్ష హెూదా.. ఒకరిచ్చేది కాదు ప్రజలే ఇవ్వాలి

అక్షర విజేత,వెలగపూడి

అసెంబ్లీలో వైసిపి కి విపక్ష హెూదా ఇవ్వాలని కోరుతున్న ఆ పార్టీ అధినేత జగన్ కు జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కౌంటర్ ఇచ్చారు.. అసెంబ్లీ మీడియా పాయింట్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, 11 సీట్లు ఉన్న వైసిపి కి ప్రతిపక్ష హెూదా ఎలా ఇస్తారు అంటూ నిలదీశారు. అసలు వైసీపీ పార్టీకి ప్రతిపక్ష హెూదా రాదన్నారు. వైసీపీకి 11 సీట్లే వచ్చినా స్పీకర్ ఇన్ని రోజులు వాళ్లకు సరైన గౌరవం ఇచ్చారని చురకలు అంటించారు పవన్ క . ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రండి అంటూ ఆహ్వానించారు.. అసెంబ్లీలో వైసిపి కంటే తమదే పెద్ద పార్టీ అని పేర్కొన్నారు.. విపక్ష హెూదా అనేది ఒకరిచ్చేది కాదని, అది ప్రజలే ఇవ్వాలని జగన్ కు హితవు పలికారు...వైసీపీ నాయకులు సభలో హుందాగా వ్యవహరించాల్సిన అవసరం, బాధ్యత ఉందని తెలిపారు . తొలి రోజునే గవర్నర్ ప్రసంగం ఎలా అడ్డుకుంటారని ప్రశించారు పవన్ . ప్రజల తీర్పు గౌరవించండని ఫైర్ అయ్యారు. వైసిపి స్థాయికి. తగ్గట్టు అసెంబ్లీ లో అవకాశాలు ఉంటా యని తెలిపారు. స్పీకర్ కూడా చాలా గౌరవంగా సమయం ఇచ్చారని వైసిపి ని ఎట్టి పరిస్థితి లో ఇబ్బంది పెట్టలేదని వివరించారు. వైసిపి హుందాగా ఉండాలని కోరారు పవన్ కళ్యాణ్.

### తొలి రోజే రచ్చ

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా పోడియంలో నిరసన చేపట్టారు. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. గందరగోళం, నిరసనల మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సభలో జగన్ సహా వైసీపీ సభ్యులందరూ ఒక వరుసలో చివరి సీట్లలో కూర్చున్నారు. సభలో వైసిపి నిరసనలను ఎవరు ఖాతరు చేయకపోవడంలో గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి సభ నుంచి జగన్ తో సహా వైసిపి ఎమ్మెల్యేలందరూ బయటకు వెళ్లిపోయారు..

**ప్రతిపక్ష హెూదాకు డిమాండ్**

ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడారు. వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ప్రతిపక్షం అంటే ప్రజల పక్షం అన్నారు. 9 నెలలు అయింది.. సూపర్ సిక్స్ ఎక్కడ ? అంటూ నిలదీశారు బొత్స సత్యనారాయణ. ప్రజల్ని మోసం చేయడం ధర్మం కాదని ఆగ్రహించారు. అసెంబ్లీకి రావాల వద్దా అనేది ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉందని వివరించారు బొత్స

## సౌరశక్తితో భారత్ సూపర్ పవర్

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ఇవాళ ఆయన మాట్లాడుతూ భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోనూ చూపిస్తోందని అన్నారు. భారత్ ఆర్థిక రంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు.

**సదస్సుకు ఆలస్యం-క్షమాపణ కోరిన మోడీ**

కాగా ఈ సదస్సుకు ఆయన ఆలస్యంగా రావడంతో స్పందిస్తూ సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు.“10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజభవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజభవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను” అని మోడీ వెల్లడించారు.

**భారత్ వైపై ప్రపంచ దేశాల చూపులు**

భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. “జనాభా పరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టి సారించింది. 20సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది అని ప్రధాని చెప్పారు. ఈ సదస్సుకి 60దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపార రంగ ప్రముఖులు కుమార్ మంగళం బిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు. రేపు కూడా ఈ సదస్సు కొనసాగనుంది.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఇక ఓట్ల లెక్కింపు కూడా అదే రోజు సాయంత్రం నిర్వహిస్తారు.ఇది ఇలాఉంటే ఎపి నుంచి కృష్ణ మూర్తి జంగా , దువారపు రామారావు, పర్చూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, రామకృష్ణుడు యనమల, తెలంగాణకు చెందిన మహ్మమూద్ అలీ, సత్యవతి రాథోడ్, సెరి సుభాష్ రెడ్డిర మల్లేశం యెగ్గేమీర్జా రియాజుల్ హసన్ ఎఫెండిలు పదవీ కాలం ముగియనుండటంతో ఈ ఎన్నికలు జరుపుతున్నారు.

**ఎన్నికల నోటిఫికేషన్ వివరాలు**

నోటిఫికేషన్ జారీ 03,, మార్చి, 2025 (సోమవారం)
నామినేషన్లు వేయడానికి చివరి తేదీ 10, మార్చి, 2025 %ళి%సోమవారం)
నామినేషన్ల పరిశీలన 1న మార్చి, 2025
అభ్యర్థుల ఉపసంహరణకు చివరి తేదీ 13 మార్చి, 2025
పోలింగ్ తేదీ 20న మార్చి, పోలింగ్ వేళలు ఉదయం
09:00 నుంచి సాయంత్రం 04:00వరకు
ఓట్ల లెక్కింపు 20వ తేదీ మార్చి,

## మినీవోగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

అక్షరవిజేత,భీమవరం :



భీమవరం మెంటే వారి తోట లోని బైపాస్ రోడ్డులో మినీ వోగ్ ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. చిన్నారులకు కావాల్సిన అన్ని రకాల వస్తువులు ఒకే చోట లభించే విధంగా షోరూంను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మినీ వోగ్ మేనేజింగ్ పార్టనర్స్ ఏలుబండి ప్రశాంత్, బాబీ కాసిన మాట్లాడుతూ చిన్నారుల కోసం అన్ని రకాల సాఫ్ట్ టాయ్స్, టెడ్డి బెర్స్ ఆర్టిపిసిల్స్, బేబీ కేర్, డెకరేషన్ ఐటమ్స్ ప్లాంట్స్ మరెన్నో లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, ఆకుల సాయి బాబు, కాసిన గోపాలకృష్ణ, ఎలుబండి శ్రీనివాసరావు, సురేష్, ప్రశాంత్, అంకిత్, గన్నాబత్తుల సతీష్, మెంటే వారి తోట సాయి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటు పాలన కొనసాగిస్తున్నాం



అక్షర విజేత,వెలగపూడి

వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని అన్నారు గవర్నర్ అబ్దుల్ నజీర్. ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారని, ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైందని తెలిపారు.ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తోలి రోజైన నేడు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తూ సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని.. అన్నక్యాంటీన్లు తెచ్చి పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని అన్నారు.కూటమి ప్రభుత్వంలో తలసరి ఆదాయం పెరిగిందన్నారు. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నామని అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తామని స్పష్టంచేశారు. ప్రతినెల 1నే ఇంటికి వెళ్లి లబ్దిదారులకు పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని.. పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు, విద్య, వైద్యం అందజేస్తున్నామన్నారు. మౌలికవసతులపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. బీసీ వర్గాల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామన్నారు.

**ఆ దిశగా ప్రభుత్వం అడుగులు..**

స్థానికసంస్థలు,నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఏడాదికి 2 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించామని.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయిందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంతిల్లు ఉండాలనేది తమ ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. ప్రతి కుటుంబానికి రక్షిత తాగునీరు, విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటున్నామని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

**ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తేశాం..**

ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నామన్నారు. మన బడి- మన భవిష్యత్తు ద్వారా స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని..-4 విధానం ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెరిట్ ఆధారంగా 9 యూనివర్సిటీలకు వీసీలను నియమించామన్నారు. స్థానిక సంస్థల్లో పోటీకి ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధన ఎత్తివేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించామన్నారు. ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల్లో 200 స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు.

**రాయసీమలో ఇక కరవు ఉండదు**

2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని సభలో తెలియజేశారు. పోలవరం- బనకచర్ల పూర్తయితే రాయలసీమలో కరవు ఉండదన్నారు. రాష్ట్రంలో సూర్య ఘర్ యోజన కింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేశామని, తమ ప్రభుత్వ చర్యలతో టూరిజంలో పెట్టుబడులు పెరిగాయన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈలకు అండగా ఉన్నామని.. అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం ఆర్థిక పతనం అంచుకు చేరిందని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి జరిగిన నష్టంపై 7 శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలిపామన్నారు. వైసీపీ పాలనలో వనరుల మళ్లింపు, భారీగా సహజవనరుల దోపిడీ జరిగిందని గవర్నర్ అబ్దుల్ సభలో వెల్లడించారు. ఇక గవర్నర్ ప్రసంగం ముగిసిన వెంటనే సభను రేపటికి వాయిదా వేశారు స్పీకర్.

## మార్చి 19వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు



ఎపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 19వ తేది వరకు కొనసాగనున్నాయి.. మొత్తం 15 రోజులు అసెంబ్లీ నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది. నేడు స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన జరిగిన బిజినెస్ ఎడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.. మార్చి 19కి బడ్జెట్ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయం అవసరమైన మరో రెండ్రోజులు సభ నిర్వహించుకునేలా వెసులుబాటు కల్పించారు. అందుకు మార్చి 20, 21 తేదీలను రిజర్వ డేలుగా ఉంచారు. ఇక అసెంబ్లీలో ఈ నెల 28 వ తేదిన బడ్జెన్ ను ఆర్థిక మంత్రి పయ్యావులు కేశవ్ ప్రవేశపెట్టనున్నారు.. దీనిపై మరుసటి రోజు నుంచి చర్చ జరగనుంది. అలాగేఈ 15 రోజుల సమావేశాలలో ప్రభుత్వం వివిధ బిల్లులను ప్రవేశపెట్టనున్నారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పార్టీ ఎంఎల్‌ఏలకు దిశ నిర్దేశం చేసిన పవన్ కళ్యాణ్



బడ్జెట్ సమావేశాల వ్యవహారశైలిపై తన పార్టీ శాసన సభ్యులకు దిశానిర్దేశం చేశారు ఉప ముఖ్యమంత్రి, జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్. రేపటి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా, ఈరోజు మంగళగిరి లోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ లు, మంత్రులు, శాసన మండలి సభ్యులు సభల్లో వ్యవహరించాల్సిన విధానం, మాట్లాడాల్సిన అంశాలపై చర్చించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ సమావేశాలు కావడంతో, శాసన సభ ప్రతిష్ట పెంచేలా సమావేశాలు జరగాలని, ప్రతీ సభ్యుడు, సభ్యురాలు సమావేశాల్లో విధిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# గవర్నర్ ప్రసంగంలో పచ్చి అబద్ధాలు చెప్పించారు

- మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి ఆర్కె రోజా
- చంద్రబాబుకు అయిదేళ్ళ పాలనకే ప్రజలు ఓటు వేశారు
- గవర్నర్ ప్రసంగంలో విజన్ 2047 గురించి మాట్లాడించడం హాస్యాస్పదం
- ప్రతిపక్షం లేని అసెంబ్లీ ఈ దేశంలో ఎక్కడా లేదు
- ప్రపంచంలో ఒక్క తాలిబన్ పాలనలోనే ప్రతిపక్షం లేదు
- ఎక్కడైనా అధికారపక్షంకు పీఏసీ చైర్మన్ పదవిని ఇస్తారా?
- అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా ఇస్తే తమ తప్పులను ప్రశ్నిస్తారనే భయం
- మాజీ మంత్రి ఆర్కె రోజా ధ్వజం

అక్షర విజేత తాడేపల్లి....!

బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం పచ్చి అబద్దాలను చెప్పించిందని మాజీ మంత్రి ఆర్కె రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవా రం మీడియాతో మాట్లాడుతూ ఈ అయిదేళ్ళలో హామీల అమలు ఎలా చేస్తారో చెప్పకుండా విజన్ 2047 గురించి గవర్నర్ ప్రసంగంలో మాట్లాడిం చడం అర్థరహితమని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడ అసెంబ్లీ సాక్షిగా ఎండగడతారోననే భయంతోనే వైయస్ఆర్సీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వకుండా నిరాకరిస్తున్నారని ధ్వజమెత్తారు.గవర్నర్ ప్రసంగంలో వైయస్ జగన్ గారిని తిట్టిస్తూ, చంద్రబాబును పొగిడించుకునే కార్యక్రమం చేశారు. ఎన్నికలు ముందు సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలు ఇచ్చారు. నేడు గవర్నర్ ప్రసంగంలో ఏ హామీ గురించి ఎలాంటి స్పష్టత లేకపోవడం దురదృష్టకరం. బడ్జెట్ ప్రసంగం అనగానే విద్య, వైద్య, వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలపై ఎలాంటి లక్ష్యాలతో, ఏ విధంగా ప్రాధాన్యత ఇస్తారోనని అందరూ ఆసక్తిగా చూస్తారు. కానీ విజన్-2047 పేరుతో కాకమ్మ కబుర్లతో ప్రసంగాన్ని ముగించారు. ప్రజలు చంద్రబాబుకు ఇచ్చిందే అయిదేళ్ళ పాలనాకాలం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ అయిదేళ్ళలో ఎలా అమలు చేస్తారో చెప్పకుండా 2047 నాటికి ఏం చేస్తారో చెప్పడం అంటే, ఇప్పుడు ఏమీ చేయను అని చెప్పినట్లే.

**నమ్మినవారిని మోసం చేయడం చంద్రబాబుకు అలవాటు**

గవర్నర్ ప్రసంగంలో మద్యం రేట్లు పెంచం అని చెప్పించారు. ఇటీవలే మద్యం రేట్లను ఎలా పెంచారో పత్రికల్లో వచ్చిన కథనాలు చూస్తే తెలుస్తుంది. ప్రతి బాటిల్ పై రూ.10 లకు పైగా పెంచారు. మేం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచం అని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. నేడు తొమ్మిదినెలల కాలంలోనే ఏకంగా రూ.15వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారు. గవర్నర్ ప్రసంగంలో మాత్రం విద్యుత్ చార్జీల భారం లేదని చెప్పించడం చంద్రబాబు అబద్దాలకు పరాకాష్ట. ఇళ్ళలోని మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు, అన్నదాత సుఖీభవం, మహిళలకు ఉచిత బస్సు, తల్లికివందనం వంటి హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని, కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వీటిని అమలు చేయకుండా ఇప్పటికే పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులు, వాలంటీర్లను తొలగించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఏదో చేస్తారని ఆశించిన ఉద్యోగస్తులకు ఐఆర్, డీఏ, పీఆర్సీల అమలు ప్రసక్తే లేదు. అన్ని వర్గాలను మోసం చేయడం అలవాటైన చంద్రబాబును నమ్మిన వారిని చూస్తే జాలి కలుగుతోంది. వైయస్ జగన్ మనస్సున్న నాయకుడు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేసే నేత.

**ప్రతిపక్ష హెూదాపై పవన్ వ్యాఖ్యలు అర్థరహితం**

ప్రతిపక్ష హెూదా ఇవ్వడం వల్ల సభలో ఎక్కువ సమయం కేటాయిస్తారు, ప్రజా సమస్యలపై ఎక్కువ సేపు మాట్లాడే అవకాశం ఉంటుందని వైయస్ జగన్ గారు ఈ హెూదా అడుగుతున్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అర్థంలేకుండా మాట్లాడారు. ఎక్కడో జర్మనీ గురించి మాట్లాడుతున్నారు. ఎక్కువ సీట్లు వచ్చిన జనసేనకు ప్రతిపక్ష హెూదా వస్తుందని అంటున్నారు. పవన్ కళ్యాణ్ వెంటనే తన డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేసి ప్రతిపక్ష నాయకుడుగా ఈ ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబు చేసే తప్పులను నిలదీయాలని కోరుతున్నాం. ఆ పనిమాత్రం చేయలేరు. చంద్రబాబుకు కష్టం వస్తే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారు, రోడ్డు మీద పడుకుంటారు. ఈ రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ లేకపోయినా, విద్యార్థులు తమకు న్యాయం చేయాలని రోడ్ల మీదికి వచ్చినా తనకేమీ పట్టనట్లు ఆసుపత్రిలో పడుకుంటారు. గ్రూప్ -2 అభ్యర్థుల ఆవేదనను అర్థం చేసుకోకుండా మాజీ సీఎం వైయస్ జగన్ గారిపైన బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. పదకొండు సీట్లు ఉన్న వైయస్ఆర్సీపీకి ప్రతిపక్ష హెూదా ఇచ్చేందుకు ఎందుకు భయపడుతున్నారు. గవర్నర్ ప్రసంగంలో గత ప్రభుత్వం వల్లే రాష్ట్రం దెబ్బతిన్నదని చెప్పించారు, వైయస్ జగన్ కు ప్రతిపక్ష హెూదా ఇస్తే ఆయన సభకు వస్తారు, ఆయనను సభలోనే నిలదీయండి. అలా చేసే ధైర్యం మాత్రం కూటమి ప్రభుత్వానికి లేదు. ఇప్పటి వరకు ఎల్లో మీడియాలో ఎటువంటి ఆధారాలు లేకుండా వైయస్ జగన్ గారిపై విషప్రచారం చేస్తున్నారు. ఇలాగే అసెంబ్లీలో చేయాలంటే ఆధారాలు చూపించాల్సి వస్తుందని కాబట్టి, వైయస్ఆర్ సీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వకుండా, ప్రతిపక్ష గొంతే వినిపించకుండా కుట్ర చేస్తున్నారు. హుందాతనం గురించి పవన్ కళ్యాణ మాట్లాడటం హాస్యాస్పదం. తన స్వలాభం కోసం ప్రజలను గాలికి వదిలేశారు. పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర ప్రజలకు, తనను నమ్మి ఓట్లు వేసిన వారికి ఈ తొమ్మిది నెలల్లో ఏం చేశారు? నోటికి వచ్చినట్లు వైయస్ జగన్ గారిపైన అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. అసెంబ్లీ నిర్వహించేంది చంద్రబాబు, పవన్ సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటుంటే వినడానికి కాదు.

**మీడియాపైనా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు**

ప్రభుత్వ అవినీతిని ఎత్తిచూసే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అనేది ఈ దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ప్రతిపక్ష ఎమ్మెల్యేకు ఇస్తారు. కానీ ఏపీలో మాత్రం తమ అవినీతి బయటకు రాకుండా ఉండేందుకు అధికారపక్షమే పీఏసీ చైర్మన్ పదవిని తమ ఎమ్మెల్యేకు ఇచ్చుకుంది. దేశంలో తాలిబన్ల పాలనలోనే ఇలా ప్రతిపక్షం అనేది లేకుండా చేసి పాలిస్తున్నారు. ఇప్పుడు ఏపీలో కూడా చంద్రబాబు తాలిబన్ల మాదిరిగా పాలన చేస్తున్నారు. అసెంబ్లీలో వారికి భజన చేసే ఎల్లో మీడియా తప్ప, మిగినలి నాలుగు చానెళ్ళను రానివ్వకుండా అడ్డుకోవడం దుర్మార్గం. మీడియా మీద రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. అసలు ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేసే తప్పులను ఎవరూ ఎత్తి చూపించ కూడదనేదే వీరి ఉద్దేశం. గ్రూప్-2 అభ్యర్థులు కూటమి పార్టీలను నమ్మి ఓట్లేసినందుకు మా చెప్పులతో మా చెంపలను,వాయించుకుంటున్నామని మీడియా ముందు తమ నిరసనను తెలియచేశారు. ఇదే సమయంలో మంత్రి నారా లోకేష్ విదేశాల్లో కూలింగ్ గ్లాస్ లు పెట్టుకుని, క్రికెట్ మ్యాచ్ చూస్తూ కాలక్షేపం చేశారు.

# భూ కబ్జాదారుడిపై పెందుర్తి ఎమ్మార్వోకి పోలీసులకు విలేకరుల ఫిర్యాదు

**కబ్జా భూమిని తొలగించేందుకు వెళ్లిన ప్రభుత్వ అధికారులు, విలేకరులపై దాడి**



**అక్షర విజేత పెందుర్తి:**

:ప్రభుత్వ భూముల్లో భూ కబ్జాలకు పాల్పడుత్ను అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పెందుర్తి నియోజకవర్గం,వేపగుంట విలేజ్ బంటాకాలనీ దరి అప్పలనరసయ్యకాలనీలో సర్వే నెం. 75 ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగానికి, మరియు స్తానిక సచివాలయం వీఆర్వోకి ఫిర్యాదు అందడంతో తొలగించడానికి వెళ్లారు,తొలగించడానికి వెళ్లిన ప్రభుత్వ అధికారులపైన, కవరేజ్ చేయడానికి వెళ్లిన స్థానిక విలేకరులపై దాడిచేసి, దుర్భాసలాడిన విషయంపై పెందుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు పెందుర్తి మండల తాసిల్దార్ కు, పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో ప్రభుత్వ భూములను కబ్జా చెసిన వ్యక్తులపైన మరియు దాడి చేసిన వ్యక్తులపైన తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు,

తాసిల్దార్నీ, పెందుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై ని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, విశాఖ జిల్లా జాప్ అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాసరావు, గోపాలపట్నం నుంచి పెందుర్తి వరకు పనిచేసిన విలేకరులున్నారు.



# కోటప్పకొండకు క్యూ కట్టిన ప్రభలు

## పల్నాడు పల్లెల్లో మహా శివరాత్రి సంబరాలు గ్రామాల్లో భారీ ప్రభల సందడి

**అక్షర విజేత చిలకలూరిపేట నియోజకవర్గం**

మహాశివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవక్షేత్రం కోటప్ప కొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో తిరునాళ్లకు అంగరంగ వైభవంగాభారీప్రభలుముస్తాబవుతున్నాయి. చేదుకో కోటయ్యా అంటూ ఒకరోజు ముందు నుంచి ప్రభల తరలింపుకు భక్తులుసిద్ధమౌతున్నారు. ఒక్కో ప్రభ ఎత్తు 90 అడుగుల పైగా నిర్మిణంతో గ్రామాల్లో కోలాహలం వాతావరణంనెలకొంది.

**ధ్వనిస్తున్న హరహర నామం**

చేదుకో కోటయ్య అంటూ హరహర నామం స్మరిస్తూ కోటప్పకొండకు ప్రభలు బయలుదేరతున్నాయి.మహాపర్వదినాన్ని పురస్కరించుకుని భారీ విద్యుత్ ప్రభలు కొలువు దీరనున్నాయి. కొండపై కొలువున్న కోటయ్య స్వామి కిందకు దిగి రావాలంటే కోటిన్నొక్క ప్రభ నిర్మించాలని స్థల పురాణం చెపుతోంది. ఈ నమ్మకంతో భక్తులు ప్రభలను నిర్మిస్తూ కొండకు తరలిస్తున్నారు. భక్తులకు కోటయ్యస్వామి కొంగు బంగారంగా మహాశివరాత్రి పర్వది నాన ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరగ నుంది. మహిమాన్విత క్షేత్రంగా వెలుగొందు తున్న కోటప్పకొండ తిరునాళ్లలో భారీ విద్యుత్ ప్రభలు కొలువు దీరనున్నాయి. తిరునాళ్లకు పల్లెల్లో పోటాపోటీగా ప్రభలను నిర్మిస్తున్నారు. ఒక్కో ప్రభ 90 అడుగులకు పైగా ఎత్తులో రూపుదిద్దుకుంటోంది. సం స్కృతి, సంప్రదా యాలకు ఈ ప్రభలు అద్దం పడుతున్నాయి.

**రూ.35లక్షలతో భారీ ప్రభలు....**

తిరునాళ్లకు నెలరోజుల ముందు నుంచే గ్రామాల్లో భారీ విద్యుత్ ప్రభల సందడి మొదలైంది. ఊరంతా కలసికట్టుగా ప్రభ పనుల్లో తలమునకలై య్యారు. ఈ ఏడాది తిరునాళ్లకు భారీ విద్యుత్ ప్రభలు తరలి వస్తున్నాయి. ఒక్కో ప్రభ నిర్మాణ వ్యయం రూ.30 నుంచి రూ.35 లక్షల వరకు ఉంటుంది. గతంలో ఎడ్లతో ప్రభ ను తరలించేవారు. నేడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రభ పగ్గాలు పట్టేందుకు వందలాది మంది పాల్గొంటారు. రథం ఇరుసు విరిగితే వెంటనే తయారు చేసేందుకు సంబంధిత పని వారు వెంట నడుస్తారు.

**ఆకట్టుకుంటున్న ప్రభల డిజైన్లు.....**

రంగు రంగుల లైట్లు, వీటిని వెలిగించే విధానం చూపరులను కట్టిపడే స్తుంది. ప్రభల నిర్మాణంలో గ్రామాలకు గ్రామాలు పోటీ పడతాయి. ఈ ప్రభలలో పోస కూర్పు ప్రభలు, మండపాల ప్రభలు, టిక్కీల ప్రభలు, విద్యుత్ ప్రభలు, బాల ప్రభలు ఇలా వివిధ రకాలుగా ఉంటాయి. సాధారణ ప్రభలు అధిక సంఖ్యలో కొండకు తరలి వస్తాయి. ప్రభలపై తిరునాళ్లలో సంగీత విభావరి, నృత్యాలు నిర్వహిస్తారు. నరసరావు పేట మండలంలోని గురవాయపాలెం, ఉప్పల పాడు, కాకాని గ్రామాల నుంచి భారీ విద్యుత్ ప్రభలు కొండకు తరలివస్తున్నాయి.

**ఈ ప్రభలదే ప్రత్యేకత....**

కోటప్పకొండ తిరుణాళ్లలో








చిలకలూరిపేట ప్రాంత ప్రభలకు ప్రత్యేకత ఉంది. కావూరు, అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందాపురం, కమ్మవారిపాలెం, యడవల్లి, మద్దిరాల, బొప్పూడి, పురుషోత్తమపట్నం గ్రామాలలో రెండు రోజులముందే పూర్తిచేసి ప్రభలను ఠీవీగా నిలుపుతారు. చేదుకో కోటయ్య అంటూ శివరాత్రి నాడు బయలుదేరనున్నాయి.పురుషోత్తమపట్నం నుంచి ఈ ఏడాది విడదల, తోట పుల్తప్పతాత, గ్రామ, మండలేనేని, బైరా, చిన్నతోట, యాదవరాజుల, తోట కృష్ణమ్మ ప్రభ ,బ్రహ్మం గారి గుడి బజార్ , ప్రభలు కొండకు బయలుదేరేందుకు సిద్ధమయ్యాయి. క్రమం తప్పకుండా కోటప్పకొండకు ప్రభను నిర్మించే కావూరు ప్రభ ప్రభ 78 వసంతాలను పూర్తిచేసుకుని కోలాహలంగా కొండకు బయలదేరందుకు సిద్ధమైంది. అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందాపురం, కమ్మవారిపాలెం, యడవల్లి, మద్దిరాల గ్రామాలలో కనులపండువగా గ్రామ తిరుణాళ్ల పండుగను జరుపుకొనున్నారు. నాదెండ్ల మండలంలోని అవిశాయిపాలెం, అప్పాపురం గ్రామాలకు చెందిన భారీ విద్యుత్ ప్రభలను గ్రామస్తులు సిద్ధం చేశారు.ఉదయం 10 గంటల నుంచి ఈ ప్రభలను గ్రామస్తులు కొండకు ఊరేగింపుగా తరలించనున్నారు.

# మీడియా పై పక్షపాత ధోరణి సమంజసం కాదు!

## స్పీకర్, ప్రభుత్వం పునరాలోచించాలి !

## అసెంబ్లీ కవరేజికి అందరికీ అవకాశం ఇవ్వాలి.

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

అమరావతి: రాష్ట్ర శాసనసభ సమావేశాల కవరేజికి కొన్ని పత్రికల, చానళ్ల,రిపోర్టర్లను

అనుమతించకపోవడం సమంజసం కాదని , ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయూ జాతీయ కార్యదర్శి డీ సోమసుందర్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ ఏచూరి, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వారు తప్పుపట్టారు. ఆమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. రాజ్యాంగంలో చట్టసభలకు అత్యున్నత గౌరవం ఉందని, అదే విధంగా పత్రికా రంగానికి కూడా నాలుగో స్థంభంగా కీలకస్థానం ఉందని, శాసనసభ కవరేజికి అన్ని పత్రికల చానళ్ల విలేఖరులకు అవకాశం ఇవ్వాల్సి ఉండగా కొందరికి అనుమతి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడం విచారకరమన్నారు. మీడియా పట్ల పక్షపాత ధోరణులు కొనసాగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని యూనియన్ నాయకులు అభిప్రాయ పడ్డారు. ఈ విషయంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఇలాంటి నిర్ణయం తీసుకుంటారని తాము ఊహించలేదని, అపారమైన రాజకీయ అనుభవం, ప్రజాస్వామ్య పరిణతి కలిగిన సభాపతి తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో వైఎస్ ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని పత్రికలు , ఛానెళ్ల ప్రతినిధులకు శాసనసభ కవరేజికి అవకాశం నిరాకరించారని అవే తప్పులను కూటమి ప్రభుత్వం కొనసాగించడం 2024 ఎన్నికల తీర్పులోని ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అధికారిక సమావేశాలకు కూడా కొన్ని పత్రికలు చానల్స్ ను పిలవకపోవడం తగదన్నారు. గౌరవ శాసనసభ స్పీకర్, ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునః పరిశీలించి , మీడియా ప్రతినిధులు అందరికీ అవకాశం ఇవ్వాలని , రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ కార్యక్రమాలకు, అసెంబ్లీ సమావేశాలకు టీవీ 9, ఎన్టీవీ, టెన్ టీవీ, సాక్షి టీవీ, సాక్షి పేపర్ తో పాటు మిగిలిన అన్ని చానల్స్, పేపర్స్ కు అనుమతి ఇవ్వాలని సోమవారం వారు కోరారు.

# భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లను తిలకించిన మంత్రి లోకేష్, ఏసిఏ ఉపాధ్యక్షులు ప్రశాంత్

**అక్షరవిజేత,భీమవరం :**

దుబాయ్ చాంపియన్స్ ట్రోఫీ లో జరిగిన భారత్ – పాకిస్థాన్ మ్యాచ్ ను తిలకించేందుకు ఎంతో మంది ప్రముఖులు తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని చిన్ని, ఉపాధ్యక్షులు పులపర్తి ప్రశాంత్ తదితర ప్రముఖులు పాల్గొని మ్యాచ్ ను తిలకించారు.





# దక్షిణ కాశీలో శివరాత్రికి విస్తృత ఏర్పాట్లు





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**

(తాడేపల్లిగూడెం) దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలోనే బాలా త్రిపుర సుందరి పీఠంలో మహాశివరాత్రి ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. ఈ పీఠాన్ని 108 దేవత మూర్తులతో అనేక ఆలయాల సముదాయంగా తీర్చిదిద్దారు. అత్యంత సుందరంగా నిర్మించిన ఈ ప్రాంగణంలో 42 అడుగుల పార్వతీ పరమేశ్వరులు, 38 అడుగుల అష్టముఖ విఘ్నేశ్వర విగ్రహాలతో క్షేత్రం అలరారుతో ఉంటుంది. ఈ ప్రాంగణంలో కొలువైన జ్ఞాన మేధా సరస్వతి అమ్మవారు ఆలయం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. మహాశివరాత్రి రోజున రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఈ పీఠానికి విచ్చేసి పరమేశ్వరుని పూజ అభిషేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. శివరాత్రి రోజున ఈ పీఠంలో నిర్వహించే స్ఫటిక లింగ దర్శనానికి తెల్లవారుజామున భక్తులు లక్షలాదిగా బారులు తీరుతారు. ఉత్సవాల ఏర్పాట్ల సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి మాట్లాడుతూ శివరాత్రి రోజున అర్ధరాత్రి రెండు గంటల నుంచి స్పటిక లింగేశ్వరునికి 12 నదుల జలాలతో అభిషేకం నిర్వహిస్తామన్నారు. 26వ తేదీ ఉదయం 5 గంటల నుంచి భక్తులందరికీ ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశామన్నారు. అదే రోజు 45 అడుగుల ఎత్తులో ఉన్న శివలింగానికి మహాకుంభాభిషేకం నిర్వహిస్తామని భక్తులు ఎక్కడ ఉన్నా ఈ అభిషేకాన్ని చూసేందుకు ఏర్పాటు చేశామన్నారు. మూడు రోజులు భగవాన్ నామ సంకీర్తన, ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయని మహాశివరాత్రి రోజున విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం నిర్వాహకులు డాక్టర్ ఉమర్ ఆ లీషాతో ఆధ్యాత్మిక సందేశం ఉంటుందన్నారు. అనంతరం పార్వతీ పరమేశ్వరి కళ్యాణాన్ని నిర్వహిస్తామని లింగోద్భావ కాలంలో అభిషేకం తో పాటు కైలాస ప్రస్తార జ్యోతిర్లింగార్చన లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. విచ్చేసిన భక్తులు జాగరణ చేసేందుకు అనువైన ఏర్పాట్లు ఉన్నాయన్నారు. హైందవధర్మంలో అత్యంత పవిత్రమైనదిగా భావించే శివరాత్రి రోజున భక్తులందరూ ఆధ్యాత్మిక చింతనతో జీవన విధానంలో మెరుగైన మార్పులు తెచ్చుకునే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. విచ్చేసిన భక్తులందరుకూ భోజన సదుపాయాలు కలుగజేసామన్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా చలువ పందిళ్లు వేసి మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా నాలుగు వేల మంది స్వచ్ఛంద సేవకులను నియమించమన్నారు. ఎ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వందమంది పోలీసులతో అధికారులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారన్నారు. కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు రానున్నారని పీఠానికి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిందన్నారు.




# పేదలకు ఇంటి పట్టాలు మంజూరుకై 3వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

- వారికి మద్దతుగా తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా
- రెవెన్యూ అధికారుల నుండి నిర్దిష్ట హామీ వచ్చేంతవరకు దీక్షలు విరమించం: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్
- పి.పి కుంట గుడిసె వాసులకు ఇంటి పట్టాలు, మౌలిక సౌకర్యాలు
- కల్పించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో :**

బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం పి.పి కుంట వద్ద గత సంవత్సర కాలంగా చిన్నపాటి గుడిసెలు రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని గత మూడు రోజులుగా పి.పి కుంట వద్ద జరుగుతున్నా రిలే నిరాహారదీక్షలు కు మద్దతుగా భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఆధ్వర్యంలో గోపవరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ..... సంవత్సర కాలంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొని అక్కడే జీవనం సాగిస్తున్న పేదల పట్ల రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పైపెచ్చు గుడిసెలను తొలగిస్తామని హెచ్చరికలు చేయడం చూస్తుంటే మరి మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా చేసిన అధికార ప్రతిపక్ష పార్టీ నాయకుల భూముల జోలికి ఎందుకు పోవడం లేదని గోపవరం మండలంలో మండల కేంద్రానికి సమీపము నుండి పి.పి కుంట వరకు అన్యక్రాంతమైన ఏ ఒక్క ఎకరమైన స్వాధీనం చేసుకున్నారా! పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయంగా వ్యవహరించడం తగదని రెవిన్యూ అధికారులకు తగధని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి రిలే దీక్షలు చేస్తున్న శిబిరాల వద్దకు వచ్చి నిర్దిష్టమైన స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఆర్డీవో కార్యాలయం ముందు నిరవధిక దీక్షలకు పూనుకుంటామని ఆయన తెలిపారు గోపవరం మండలం జరుగుతున్న భూ కబ్జాలపై ఆక్రమణలపై పెద్ద ఎత్తున ప్రచురించారని అధికారులు స్పందించాలని కోరగా గోపవరంతాసిల్దార్ విబువన్ రెడ్డి గారు స్పందించి పేదల పక్షాన ప్రభుత్వాలు ఉంటాయని నేనెప్పుడూ ప్రజలకు అన్యాయం చేయాలని మీరు మీ యొక్క దరఖాస్తులు తక్షణం నాకు అందిస్తే పరిశీలించి అరుపుల జాబితాను జిల్లా కలెక్టర్ గారికి పంపి తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ రమణ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురయ్య శివ సుబ్బరాయుడు లక్ష్మమ్మ ఓబులమ్మ ప్రభాకర్ సుప్రజా రమాదేవి పాల్గొన్నారు




# మావీ క్లబ్ లు కావు.. సంస్థలు

కోర్టు అనుమతితోనే సంస్థలు నడుస్తున్నాయి ..
3 క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు...



**అక్షరవిజేత,భీమవరం:**

మావీ క్లబ్ లు కావని, సంస్థల ని, కోర్టు అనుమతితోనే సంస్థలు నడుస్తున్నాయని భీమవరం మూడు క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు పద్మ నాభరాజు, పెన్మెత్స వెంకట రామరాజు, కోళ్ల రామచం ద్రరావు (అబ్బులు), బేతు కృష్ణారావు, నరసింహా మూర్తిరాజు, మంతెన సూర్యనారాయణ రాజు, రామకృష్ణంరాజు అన్నారు. సోమవారం కాస్మో పాలిటిన్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే అంజిబాబుకు క్లబ్ లకు సంబంధం ఉందంటూ ప్రచారాలు చేయడం సరికాదని, సమాజ అభివృద్ధికి విద్య వైద్య, క్రీడాలకు, వరద బాధితులకు తమ వంతుగా ఎమ్మెల్యే అంజిబాబుచే సహకారం అందిస్తున్నామని, ఎప్పుడు మచ్చ లేని ఎమ్మెల్యే పై క్లబ్ ల ద్వారా ఏదో లబ్ది పొందుతున్నారని ప్రచారాలు చేస్తున్నారని, నిజాలు తెలుసుకుని ప్రచారాలు చేయాలని అన్నారు. లేదంటే సంస్థల వివరణ తీసుకోవాలని, ఏదైతే అసత్య ప్రచారం చేసిందో రానున్న రోజుల్లో అసత్య ప్రచారాలు చేస్తే తాము కూడా సంస్థల ద్వారా చర్యలు తీసుకుం టామని అన్నారు.

# కార్య దీక్షపరుడు కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మకు హర్షం



**అక్షరవిజేత,భీమవరం**

కార్య దీక్షపరుడు కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ అని, జిల్లా ప్రజలకు అందిస్తున్న సేవాలు అద్వితీయమని,ముఖ్యంగా మన ప్రాంత రైల్వే శాఖ సమస్యల పట్ల స్పందించి డిల్లీ స్థాయిలో ప్రతిపాదనలు చేసిన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ కృషికి హర్షం ప్రకటిస్తున్నామని పలువురు వక్తలు అన్నారు. సోమవారం భీమవరం నరసయ్య ఆగ్రహం రోడ్డులోని 118వ రైల్వే గేట్ వద్ద 4,5వ వార్డు ప్రజలు కేంద్ర సహాయ మంత్రి వర్మకు అభినందనలు తెలుపుతూ సమావేశం నిర్వహించారు. ఇటీవల కేంద్రమంత్రి వర్మ రైల్వే సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారం కోసం దీక్ష పూని మన ప్రాంతానికి న్యాయం చేయాలని కృషి చేస్తున్నందుకు అభినందలు తెలుపుతున్నామని అన్నారు. ఆ ప్రాంత వాసులు చెరుకువాడ రంగసాయి, విన్నకోట బాలకృష్ణ, రాయప్రోలు రాజశేఖర్, సిమెంట్ డీలర్ శివరామరాజు, యాతం శ్రీనివాసరావు, సాంబ మూర్తిలు హర్షం ప్రకటించారు.

# సమస్యలు పరిష్కారంపై ప్రభుత్వం స్పందించాలి

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:(తాడేపల్లిగూడెం)**

కార్మిక సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దృష్టి సారించాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మికులు, మునిసిపల్ కార్మికులు , ఏరియా ఆస్పత్రి కాంట్రాక్ట్ సిబ్బంది సోమవారం భారీ ధర్నా చేపట్టారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు తాడేపల్లిగూడెం లో ధర్నా నిర్వహించారు.కార్మికులు తమ సంఘాల బ్యానర్లు, ఏఐటీయూసీ పతాకాలతో పెద్ద ఎత్తున తరలి రావడంతో స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. కార్మికుల నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది.భవననిర్మాణ కార్మికసంఘం, మునిసిపల్ వర్కర్స్ యూనియన్, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఈ ధర్నా చేపట్టారు. భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి, ఐదేళ్లుగా పెండింగులో ఉన్న 46 వేల ఫిర్యాదులను పరిష్కరించాలని, మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం ముప్పై ఆరువేల రూపాయలు ఉండాలని, ఏరియా ఆసుపత్రి సిబ్బందికి బకాయి పడిన ఐదు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని, పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. సమస్యలు పరిష్కారించి పెరిగిన అవసరాలకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచాలని కార్మికులు నినాదాలు చేశారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో యాభై లక్షల మంది భవననిర్మాణ కార్మికులకు సంబంధించిన వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ విషయంలో కూటమి ప్రభుత్వం జాప్యం చేయడం తగదన్నారు. చనిపోయిన కార్మిక కుటుంబాల దుస్థితిని దృష్టిలో ఉంచుకొని అయినా వెల్ఫేర్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని కోరారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలలో కార్మిక సమస్యలు ప్రస్తావనకు రావాలన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టామన్నారు. అవసరం అయితే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత వేతన భద్రత కల్పించాలని , కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరారు, తగిన ప్రత్యామ్నాయం లేకుండా ఆప్కాస్ ను రద్దు చేస్తే మునిసిపల్ కార్మికులు తిరిగి కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల భారీ ధర్నా!

బతకాల్సి ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రి సిబ్బందికి ఐదునెలల జీతాల బకాయిలు చెల్లించాలని, వారికి కనీస వేతనం ఇవ్వాలని కోరారు. భవననిర్మాణ కార్మికసంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీని అమలు చేయాల న్నారు. జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ జరగక పోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని , వెంటనే బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యనిర్వహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.లక్ష్మీనారాయణ , మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేయడం తప్ప వేరే మార్గం లేదన్నారు.

కార్యక్రమానికి భవననిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు అంకం భాస్కరరావు , అత్తిలి బాబీ , రౌతు శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాస్, శెట్టి సింహాచలం, కాకర్ల రాంబాబు , రెడ్డి శ్రీనివాస్, కోడె సాయి బాలాజీ, పర్నా సతీష్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అల్లం కుమారస్వామి, ముత్యాల జగదీశ్ , అల్లం వీర వెంకటలక్ష్మి, ఏడిద నానీ, తాడికొండ కనక మహాలక్ష్మి, కొడమంచిలి చంద్రరావు, కే. కాటమ రాజు, ఉప్పాటి నాగరాజు, ఏరియా ఆసుపత్రి యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, సురేష్, కుమారి, రమణమ్మ , నాగేంద్ర తదితరులు నాయకత్వం వహించారు. జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం పిలుపు మేరకు పట్టణంలోని పలు వార్డులలో గ్రామాలలో వార్డు, గ్రామ సచివాలయాలలో భవననిర్మాణ కార్మికసంఘం నాయకులు , కార్మికులు ప్రదర్శనలు జరిపి వినతిపత్రాలు అందచేసారు.



# దేశ ఆర్థిక వ్యవస్థలో సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కీలక పాత్ర...




**అక్షరవిజేత,భీమవరం :**

దేశ ఆర్థిక వ్యవస్థలో సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వం అభివృద్ధికి ఆదాయాన్ని సంపాదించడంలో సహాయ పడుతుందని భీమవరం ఎక్సైజ్ సిఐ కే బలరామ రాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, డిఎన్నార్ ఎన్ సీసీ, ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ల ఆధ్వర్యంలో సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదక ద్రవ్యాల నిషేధంపై అవగాహన ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించారు. సిఐ బలరామరాజు మాట్లాడుతూ ఒక దేశ ఆర్థిక బలానికి పునాది న్యాయమైన పన్ను వ్యవస్థ అని అన్నారు. డిఎన్నార్ కళాశాల ఎన్ సీసీ మేజర్ డా వీరయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి డా కే శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యం మత్తులో పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ప్రతిజ్ఞ నిర్వహించి సమసమాజ స్థాపనలో యువత కీలకపాత్ర అని, చెడు వ్యసనాలకు పాల్పడకుండా మద్య రహిత సమాజంగా యువత సమాజానికి నడుం బిగించాలని అన్నారు. అనంతరం ఎక్సైజ్ శాఖ కార్యాలయం నుంచి శ్రీరాంపురం, రాయలం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పి ఉమా మహేశ్వరరావు, పి సునీల్ కుమార్, ఏం షరీఫ్, బి తాతా రాజు, ఆర్ వాణిశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కుప్పంలో ప్రశాంతంగా జల్లికట్టు

**అక్షర విజేత కుప్పం**

కుప్పం మండలంలోని మల్లనూరు గ్రామంలోని జల్లికట్టు ప్రశాంతంగా కొనసాగింది. భారీ బహుమతులతో జల్లికట్టు నిర్వహించగా పాల్గొనేందుకు భారీగా ఎద్దులను నలుమూల గ్రామాల నుండి తీసుకొచ్చారు. ఈ జల్లికట్టులో యువతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుప్పం పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ జల్లికట్టును చూడడానికి కుప్పం నియోజకవర్గం నుంచి భారీగా జనం తరలివచ్చారు.

# నియోజకవర్గాల వారీగా అభివృద్ధికి సమగ్ర "నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక"ను రూపొందించి అందించాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు

**అక్షరవిజేతభీమవరం:**

సోమవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక" రూపకల్పనకు ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని అధికారులకు వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నియోజకవర్గం వారీగా దార్శనిక ప్రణాళిక రూపకల్పనలో నియోజకవర్గ జనాభా, భౌగోళిక, ఆర్థిక, మౌలిక సదుపాయాలు యొక్క సమగ్ర అవగాహనతో ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రధాన సహజ వనరులు అయిన నది, పర్యాటక ప్రదేశాలు, వ్యవసాయ మండలాలు, పారిశ్రామిక ప్రాంతాలు, ప్రముఖ ప్రదేశాలు మొదలైనవి పరిగణలోనికి తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రొఫైల్ ను ప్రస్తావిస్తూ నియోజకవర్గం యొక్క స్థానం, ప్రాంతం, భూభాగం, సహజ వనరులపై వివరాలు వంటి సంక్షిప్త సమాచారాన్ని చేర్చాలని తెలిపారు. ప్రస్తుత జనాభా గణాంకాలు, అక్షరాస్యత రేటు, శ్రామిక శక్తిలో స్త్రీ, పురుషులు భాగస్వామ్యం పొందుపరచాలన్నారు. ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ, విద్య, గృహ సౌకర్యాల స్థితి, రవాణా, నీటి సరఫరా, విద్యుత్, ప్రజా సౌకర్యాలను చేర్చడంతో పాటు ప్రత్యేకమైన పర్యావరణ, సాంస్కృతిక అంశాలను హైలైట్ చేసి చూపాలన్నారు. నియోజకవర్గం యొక్క అభివృద్ధికి దార్శనిక ప్రణాళిక, అమలు రోడ్మ్యాప్ ను కూడా తెలియజేయాలన్నారు. ప్రతి రంగానికి స్వర్ణ ఆంధ్ర యొక్క పది సూత్రాలు లక్ష్యాలు, సూచనలను పరిగణలోనికి తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని ఏదైనా ప్రాజెక్ట్ రాష్ట్ర బడ్జెట్ కింద కేటాయింపు జరగని పక్షంలో ఆ ప్రాజెక్ట్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడ్లో ప్రతిపాదిస్తున్నట్లు స్పష్టంగా పేర్కొనాలన్నారు. ప్రతి రంగంలో కొనసాగుతున్న అప్గ్రేడేషన్, కొత్త ప్రాజెక్టుల వివరాలను నిర్ణీత పట్టికలో పట్టికలో పేర్కొనవలసి ఉంటుందన్నారు. అన్ని కుటుంబాలకు ప్రాథమిక సౌకర్యాలను అందించడం, ప్రధాన ప్రాధాన్యత, సేవా రంగ అభివృద్ధి ప్రణాళికలను తదనుగుణంగా బలోపేతం చేసేలా అన్ని రంగాలలో సరాసరి 15 శాతం వృద్ధి రేటును సాధించడానికి దోహదపడే ప్రాజెక్టులను రూపొందించాలన్నారు. స్థిరమైన వృద్ధి, ఆధునిక మౌలిక సదుపాయాలు మరియు సమ్మిళిత అభివృద్ధిని నడిపించడానికి విజన్ ప్లాన్ 2024-2029ని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయం, పరిశ్రమ, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా, ప్రభుత్వం సంతోషకరమైన, ఆరోగ్యకరమైన, సంపన్నమైన, స్థిరమైన సమాజాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గ విజన్ ప్లాన్ రూపకల్పనలో ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. వీరు స్థానిక శాసనసభ్యుల సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని విజన్ ప్రణాళిక రూపకల్పనలో పాలుపంచుకోవాలన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో గ్రామ వార్డు సచివాలయాల నుండి ఐదుగురు అధికారులు, ఏపీఎస్డిపిఎస్ నుండి ఒక యువ నిపుణుడిని కలిగి ఉన్న ఆరుగురు సభ్యుల బృందం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. ఏప్రిల్ 30 నాటికి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్లను పూర్తి చేసి అందజేయాల్సి ఉంటుందన్నారు.పీపుల్ సర్వేని సమర్థవంతంగా నిర్వహించాలి, సంక్షేమ పథకాలకు పి-4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదులి .. జిల్లా కలెక్టర్

ప్రగతి పథంలో నడిపించి, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన పీపుల్ సర్వేని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పి-4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించే సర్వే అన్నారు. ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి ఈ పీపుల్ సర్వే అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ, ఈ సర్వేని మండల, నియోజకవర్గ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి,డ్వామా పి డి డా: కె.సిహెచ్ చెప్పారు, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఆశ కిరణ్, డిఈఓ ఇ.నారాయణ, ఏపీసి పి.శ్యాంసుందర్, హౌసింగ్ పి డి వై. హరిహర నాథ్, డిపిఓ బి.అరుణశ్రీ, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏవి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ బి.భానునాయక్ బి.జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ్ బాబు, ఎల్డిఎం ఎ.నాగేంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, జిల్లా పసుపు వద్దకు శాఖ అధికారిడా.కె. మురళీకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, జిల్లా బి సీ సంక్షేమ శాఖ అధికారి గణపతి రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.పుష్ప రాణి, పంచాయతీరాజ్ ఎస్ఈ కె.శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.నాగేశ్వరరావు, ఫిషరీస్ అధికారి ఆర్ వి ఎస్ వి ప్రసాద్, జిల్లా చేనేత అధికారి కె.అప్పారావు, డి సి హెచ్ ఎస్ డా. ఎం.సూర్యనారాయణ, జిల్లా మైన్స్ అధికారి రవికాంత్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్, ఎ.అనంతలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బేడ (బుడ్గ) జంగం పిల్లలు చదువుకునేందుకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశాలు



**అక్షరవిజేత,భీమవరం:**

సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలెక్టరేట్లో కలిసిన వీరవాసరం మండలం పెర్కిపాలెం గ్రామానికి చెందిన బేడ (బుడ్గ) జంగం కుటుంబాల్లోని పిల్లలతో జిల్లా కలెక్టర్ ఉత్సాహంగా మాటామంతి కలిపి చదువుకోవడానికి ప్రోత్సహించారు. బేడ జంగం కుటుంబాలు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు ఆ కుటుంబాలకు చెందిన మహిళలు, పిల్లలు జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించడం జరిగింది. కుల ధృవీకరణ పత్రం లేని కారణంగా చదువుకోడానికి పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా చెడు అలవాట్లకు లోనవుతున్నారని ఆ కులంలోని విద్యాధికుడు కుమారి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బేడ జంగం కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ అంశం ప్రభుత్వ పరిధిలో ఉందని, మీ విజ్ఞప్తిని ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది అన్నారు. ఈ లోపుగా పిల్లలందరిని బడికి పంపాలని, అర్హతను బట్టి కొంతమందిని వసతి గృహాల్లో, ఆరు సంవత్సరాల వయసు లోపు కలిగిన పిల్లలను బాల సదన్ లో చేర్పించడానికి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాకు కొత్తగా బాల సదన్ కేటాయించడం జరిగిందని, పిల్లలకు రక్షణగా ఉండాలంటే ప్రభుత్వ వసతి గృహాల్లో మాత్రమే చేర్పించాలని కలెక్టర్ ను కలవడానికి వచ్చిన మహిళలకు అవగాహన కల్పించారు. పిల్లలను పేరుపేరునా వారి పేర్లను అడిగి ముద్దు చేస్తూ చదువుకుంటారా అని వారిని ప్రశ్నించడం జరిగింది. పిల్లలందరూ చదువుకుంటామని బదులిచ్చారు. వీరే కాకుండా జిల్లాలో ఎస్టీ కులాలకు చెందిన కుటుంబంలోని పిల్లలను తక్షణమే గుర్తించి వారు చదువుకుంటున్నారా, పనులకు వెళ్తున్నారా అనే అంశాలపై నివేదికను వెంటనే అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు కల్పిస్తామని, పిల్లలను చదువు మాన్పించవద్దు తల్లిదండ్రులకు సూచించారు. బడికి వెళ్లడం మానవద్దని, చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్లలకు హితవు పలికారు. మహిళలతో మాట్లాడుతూ మీరు డ్వాక్రా గ్రూపులలో ఉన్నారా, ప్రభుత్వం నుండి రుణాలు పొందుతున్నారా అని ప్రశ్నించారు. డ్వాక్రా గ్రూపులో ఉన్నామని, డ్వాక్రా రుణాలను మాత్రమే పొందుతున్నామని, కానీ ప్రభుత్వం నుండి ఏ విధమైన లబ్ధిని అందుకోలేపోతు న్నామని విన్నవించారు. మీ అభివృద్ధికి ప్రభుత్వం పరంగా అందజేసే పథకాలను వర్తింప చేసేలా చూస్తానని,మీ పిల్లల ను బడి మాన్పించవద్దని, కచ్చితంగా బడికి పంపాలని తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డీఈవో ఇ.నారాయణ, ఐసిడిఎస్ నోడల్ అధికారి విజయలక్ష్మి, బేడ జంగం హక్కుల పోరాట సమితి సభ్యులు కుమారి శ్రీనివాస్, కుమారి సత్యనారాయణ, కుమారి శ్రీను, నీలపనేని సైదేశ్వర రావు, యేసు, మహిళలు, పిల్లలు, తదితరులు ఉన్నారు.

# రసవత్తర రాజకీయం మున్సిపల్ చైర్పర్సన్ సుధారాణి రాజీనామా



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం తుని లో రసవత్తర రాజకీయం కొనసాగుతుంది. గత కొంతకాలంగా తుని మునిసిపల్ వైస్ చైర్మన్ పదవి కోసం వైసిపి, కూటమి పార్టీల మధ్య తీవ్ర రాజకీయం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో తుని మున్సిపల్ చైర్ పర్సన్ ఏలూరి సుధారాణి తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటరావుకి సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల రక్షణ, పట్టణ వ్యాపారస్తుల భద్రతా దృష్ట్యా చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు తెలియ జేశారు. తునిలో 40 సంవత్సరముల రాజకీయ చరిత్రలో మహిళా ప్రజాప్రతినిధిపై కేసు పెట్టిన ఘనత యనమల కుటుంబానికి చెందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నా ఇంటికి వచ్చి నాపైనే దాడి చేయడం కాకుండా ఏ వన్ ముద్దాయిగా నాపైన, ఏ టు ముద్దాయిగా జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దాడిశెట్టి రాజాపై కేసులు పెట్టారని తెలియజేశారు. వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో కౌన్సిలర్లు లను మేము నిర్బంధించినట్లు మాపై తప్పుడు కేసు పెట్టడం చాలా హాస్యాస్పదమని మా పార్టీ కౌన్సిలర్లు మాతోనే కొనసాగుతామని స్వచ్ఛందంగా మా ఇంటికి వచ్చి సంఘీభావం తెలిపారని తెలియజేశారు. మా పార్టీ కౌన్సిలర్లు మా వైపే ఉన్నారనీ అధికార మదముతో మా కౌన్సిలర్లపై అనేక రకాలుగా దాడులు చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని, వారికి ఇకపై ఎటువంటి ఇబ్బంది ఉండకుండా వారి రక్షణ కోసం చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నానని, ఇకమీదట కౌన్సిలర్గా కొనసాగుతూ పట్టణ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో వైసిపి 15 మంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# భీమవరం ఎమ్మెల్యే అంజిబాబుపె వచ్చిన కథనంపై ఖండిస్తున్నాం

**అసత్య ప్రచారాలు చెస్తే సహించెదిలేధు..**
**మీడియాపై ప్రజల్లో ఎంతో గౌరవం ఉంది .. కూటమి నాయకులు...**

**అక్షరవిజేత,భీమవరం:**



రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పై ఒక మీడియా చానల్ లో వచ్చిన అసత్య ప్రచారాలను ఖండిస్తున్నామని కూటమి నాయకులు అన్నారు. సోమవారం భీమవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎవరినో ఒకరిని లబ్ధి పొందడం కోసం మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అంజిబాబుపై తప్పుడు ప్రచారం ఆరోపణలు చేయడం బాధాకరంగా ఉందన్నారు. నిబద్ధతతో పని చేసే వ్యక్తి ఎమ్మెల్యే అంజిబాబు అని,, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రసారాలు చేయడంతో ఎంతోబాధకలిగిందన్నారు. నిరంతరం ప్రజలకు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు తోపాటు వారి కుమారుడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ పై కూడా అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఎలక్షన్ సమయంలో తప్ప ఇప్పటి వరకు భీమవరంలోనే లేని ప్రశాంత్ పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మీడియా అంటే ప్రజల్లో ఎంతో గౌరవం ఉందని, పాలకులకు ప్రజలకు మీడియా వారధిగా పని చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వర రావు, జనసేన పట్టణ అధ్యక్షు లు చెనమల్ల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కత్తుల నిలేంద్ర, మోకా శ్రీనివాస్, భీమవరం టౌన్ జనరల్ సెక్రటరీ పత్తి హరి వర్ధన్,రాయలం గ్రామ ఉపాధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ, మాగపు ప్రసాద్, రామాయణం శ్రీనివాస్, కారుమూరి శ్రీనివాస్, కట్టెడ్డి రాము, అఖిల భారత బీసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కునా శ్రీనివాసరావు (గ్యాస్ శ్రీను), కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా విరాజిల్లుతోన్న పవిత్ర పుణ్యక్షేత్రం...రహదారి మాత ఆలయం

## మాజీమంత్రి ప్రత్తిపాటి

**అక్షర విజేత చిలకలూరిపేట**



గ్రామీణ క్రైస్తవుల ఉత్తమమైన భక్తి ఉద్యమంతో ఏర్పడిన అత్యున్నక్షేత్రమే, ఎర్రకొండ రహదారి మాత పుణ్యక్షేత్రమని, అనేక మందికి స్వస్థత ఆశీర్వాదాలు అందిస్తూ, అత్యున్నత ప్రార్థనా క్షేత్రంగా భాసిల్లుతోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండల కేంద్రంలోని ఎర్రకొండ రహదారి మాత వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, బిషప్ చిన్నాబత్తిన భాగ్యరావు ఆశీర్వచనాలు తీసుకున్నారు. దాదాపు 70 ఏళ్ల క్రితం ఏర్పడిన పరమ పవిత్ర పుణ్యక్షేత్రమైన రహదారిమాత క్రైస్తవాలయం, కులమతాలకు అతీతంగా విరాజిల్లుతోందన్నారు. లోకరక్షకుని మాత అయిన మరియతల్లి ఆశీర్వాదాలు ప్రజలందరికీ లభించాలన్నారు. మూడురోజులుగా రహదారి మాత పుణ్యక్షేత్రంలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమాలు క్రైస్తవ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని పుల్లారావు తెలిపారు. ఈ సందర్భంగా రహదారిమాత క్షేత్ర నిర్వాహకుల్ని, బిషప్ లకు మాజీమంత్రి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. కార్యక్రమానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన క్షేత్రనిర్వాహకులు, శాసనసభ్యులు పుల్లారావుగారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదానాన్ని మాజీమంత్రి ప్రారంభించి, క్రైస్తవ విశ్వాసులకు అన్నవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, రాఘవయ్య, ముత్తవరపు సురేష్, సీతారామయ్య తదితులున్నారు.

# మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో డా,,కారుమూరి ఉదయ్ మాధవ్‌కు సత్కారం

**అక్షరవిజేత,భీమవరం:**



ఉభయ గోదావరి జిల్లాల్లో అత్యధిక సంఖ్య లో మోకాలు, తుంటి మార్పిడి ఆపరేషన్స్ చేసిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా,,కారుమూరి ఉదయ్ మాధవ్ ను భీమవరం జేపీ రోడ్ ఆదర్శ నగర్ లోని ఆయన నివాసం వద్ద మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో-కన్వీనర్ఓలేటి శ్రీనివాస్ మాట్లాడుతూ...వైద్య వృత్తిని చేపట్టిన తక్కువ కాలం లోనే 4 వేలకు పైగా మోకాలు, తుంటి మార్పిడి ఆపరేషన్స్ ఎక్కువ సక్సెస్ రేట్ తో విజయవంతంగా పూర్తి చేయడం మన భీమవరం పట్టణానికే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇంకా మరింత పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు.

అనంతరం డా,,కారుమూరి ఉదయ్ మాధవ్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డా,,ఉదయ్ మాధవ్ మాట్లాడుతూ... 15సంవత్సరాల క్రితం భీమవరం హాస్పిటల్స్ లో వైద్యునిగా చేరానని అందరి ప్రోత్సాహంతో 4 వేలకు పైగా ఆపరేషన్స్ విజయవంతం గా చేయగలిగానన్నారు. తనను సత్కరించిన మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పి ఆర్ ఓ భట్టిప్రోలు శ్రీనివాస రావు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, మానేపల్లి వెంకన్నబాబు, కోట్ల నాని, బొడ్డు వాసు, బాయ్స్ శ్రీనివాస్, బొండా హనుమంత రావు, కంచర్ల భాస్కరరావు గుప్త, పులవర్తి రామకృష్ణ, గుండు సుమూర్తి, తటవర్తి బధరీ, కురిశెట్టి సతీష్ కురుశెట్టి శ్రీనివాస అప్పా రావు,సన్నిధి గుప్తా, బొండాడ బంగార్రాజు, పున్నాని కన్నయ్య, కనగర్ల కిషోర్, కొల్లేపర్ల సుబ్బారావు, డి ఎన్ ఆర్ వాకర్స్ సభ్యులు డా,,ఉదయ మాధవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యనమల(టిడిపి) చెంతకు చేరిన వైకాపా కౌన్సిలర్లు



అక్షర విజేత కోటనందూరు



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో వైసిపి, కూటమి పార్టీల రాజకీయం రసవత్తరముగా కొనసాగింది. తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక జరగకుండా నాలుగు సార్లు వాయిదా పడింది. వైస్ చైర్మన్ ఎన్నిక జరగకుండా టిడిపి వారు దౌర్జన్యం చేశారని వైసీపీ వారు ఆరోపించగా, కౌన్సిలర్లు ను దాచిపెట్టి ఎన్నిక జరగకుండా చేశారని తెలుగుదేశం వారు ఆరోపించారు. ఈరోజు కౌన్సిలర్లు రాజీనామా చేస్తారని ముందు పుకార్లు రావడంతో ప్రజలు అంతా ఆసక్తిగా గమనించారు. ఈ నేపథ్యంలో అనూహ్యంగా మున్సిపల్ చైర్పర్సన్ ఏలూరు సుధారాణి చైర్మన్ పదవికి రాజీనామా చేయిగా రాజీనామా సమయంలో ఉన్న వైసీపీ కౌన్సిలర్లు సాయంత్రం అన్యూహంగా తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. తెలుగుదేశం పార్టీకి కౌన్సిలర్ల సంఖ్యాబలం 16 కి చేరుకుంది. తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు దక్కించుకోవడానికి దాదాపు ఖాయమైంది. ఈరోజు కౌన్సిలర్లు మంతిన నాగలక్ష్మి, వాసంశెట్టి శ్రీను, కుచ్చర్లపాటి రూపా దేవి, సూరిశెట్టి సుభద్రా దేవి, మలిశెట్టి ప్రభావతి, కోలా వెంకటరమణ లు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు.

## రాయలంలో శ్రీవీరాంజనేయ స్వామి వారీ ఆఖండ అన్న సమారాధన

అక్షరవిజేత,భీమవరం :






భీమవరం మండలం రాయలం గ్రామంలో శ్రీవీరాం జనేయ స్వామి వారి 7వ వార్షిక మహోత్సవంలో భాగంగా అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీవీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం 2 వేల మంది భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## ప్రభుత్వం నిబంధనలు పాటించని రెయిన్బో స్కూల్ ని సిజ్ చేయాలి

**కలెక్టర్ రంజిత్ బాషాకి వినతిపత్రం అంద చేసిన ఆర్పీఎస్ఎఫ్, ఆర్‌యూఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు**

అక్షర విజేత,ఎమ్మిగనూరు

నందవరం మండలంలో ప్రభుత్వం నిబంధనలు పాటించని రెయిన్బో స్కూల్ ని సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ లు కలెక్టర్ రంజిత్ బాషాకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ఉన్న రెయిన్బో స్కూల్ కీ ప్రభుత్వం నుంచి ఫైర్, పొల్యూషన్, సౌండ్ అనుమతులు లేవని ముఖ్యంగా స్కూల్ బస్ కి ఫిట్నెస్ పర్మిట్ లేకుండానే బస్ ఏర్పాటు చేశారు. స్కూల్ యాజమాన్యం ఆటోలలో వ్యాన్లో అధిక మొత్తంలో విద్యార్థు లను తరలిస్తూ విద్యార్థుల యొక్క జీవితాలతో చలగాటమాడుతున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ దానికి అదనంగా బుక్స్,యూనిఫామ్ ఫీజ్, బస్ ఛార్జీలని వసూలు చేయడం దారుణమని స్కూల్ యొక్క వాహనాలను ఆర్టీవో. ఫైన్ లు వేసిన కూడా ఇప్పటికే అలాగే ఆటోలలో వ్యాన్లో విద్యార్థులను తరలిస్తు రెయిన్బో స్కూల్ యాజమాన్యం మాత్రమే మాకు ఏమి సంబంధం లేనట్లు ప్రవర్తిస్తున్నారని వారన్నారుఆ స్థలంపెట్రోల్ బంక్ కోసంఏర్పాటు చేయడానికిపర్మిషన్లు తెచ్చుకోవడం జరిగిందికానీ పెట్రోల్ బంక్ కోసం తెచ్చుకున్నటువంటి పర్మిషన్ లో స్కూలు ఎలా పెడతారని వారు ఆరోపించారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ రంజిత్ భాష. స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈవో కి ఆదేశించారు.



## ఎన్డీఏ ప్రభుత్వంతోనే అభివృద్ధి

అక్షరవిజేత,భీమవరం:

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కుటమీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరం గెలుపుకి కూటమి నాయకులు విశేష కృషి చేయాలని టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు.భీమవరం మండలం అనకోడేరు గ్రామంలో జరిగిన పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సీతారామలక్ష్మీ మాట్లాడుతూ భీమవరం నియోజవర్గంలో సుమారు 12 వేలమంది పట్టభద్రుల ఓటర్లు16 పోలింగ్ కేంద్రాలలో ఓటు వేయనున్నారని వీరవాసరం మండలంలో 3 పోలింగ్ కేంద్రాలు భీమవరం పట్టణం మరియు మండలంలోని ఓటర్లు 13 పోలింగ్ కేంద్రాలలో తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరం వేయించి అత్యధిక మెజార్టీతో గెలుపునకు కూటమి నాయకులు కృషి చేయాలన్నారు.ఏపీఐఐసీ చైర్మన్ పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని త్వరలోనే పట్టబద్రుల నిరుద్యోగులు అందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు దాసరి ఆంజనేయులు రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ కూటమి నాయకులు కౌరు పృధ్వి శంకర్ బొడ్డు మోహన్ రాట్నాల సత్యనారాయణ గోర్ల వెంకటసుబ్బయ్య యర్రంశెట్టి వెంకటేశ్వరరావు పిన్నంరాజు బాపిరాజు వనమారుద్ర భాస్కరరావు ఆలపాటి జయలక్ష్మి దండు చినసోమరాజు పల్లపోతుల శ్రీనివాస్ యర్రంశెట్టి లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## పొగాకు వ్యసనం నుంచి బయటపడాలి

**గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న కెఎల్ యు విద్యార్థులు.**
**గ్రామస్తులకు పొగాకు అనర్థాల గురించి అవగాహన కల్పిస్తున్న కెఎల్ యు విద్యార్థులు.**
**కెఎల్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చక్రవర్తి..**

అక్షర విజేత వడ్డేశ్వరం...!



పొగాకు ఉత్పత్తులకు బానిసలైన వారు ఆ వ్యసనం నుంచి బయటపడి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కెఎల్ యూనివర్సిటీ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి సూచించారు. సోమవారం నాడు తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాల గురించి కెఎల్ ఫార్మశీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ తదితర పొగాకు ఉత్పత్తులు వాడకం వలన నోరు, గొంతు తదితర అవయువాలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, గుండె, ఊపిరితిత్తుల అనారోగ్య సమస్యలు వస్తాయని, ఆ వ్యసనం నుంచి బయటపడాలంటే పొగాకుని మానాలని ధృఢమైన నిర్ణయం తీసుకోవటం, నికోటిన్ రీప్లేస్ మెంట్ థెరపీ తీసుకోవటం, మెల్లగా తగ్గిస్తూ మానేయటం, మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు యోగ, ధ్యానం, వ్యాయామం చేయటం, కుటుంబ సభ్యుల మద్దతు తీసుకోవటం చేస్తే పొగాకు ఉత్పత్తుల వ్యసనం నుంచి బయటపడవచ్చునని విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ సూచించారు. అనంతరం గ్రామస్తులకు రక్తపోటు, బరువు, ఎత్తు పరీక్షలు నిర్వహించి బీఎంఐపై అవగాహన కల్పించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి అవగాహన కల్పించారు. అధ్యాపకురాలు డాక్టర్ టి.శ్రావణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుప్రియ, సమన్వయకర్త పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

## మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ద్వారా ఉన్నతంగా బలపడవచ్చు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు

అక్షరవిజేత,భీమవరం:

ఫిబ్రవరి 24 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆర్.బి.ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం" ప్రచారానికి సంబంధించిన గోడ పత్రాలను కలెక్టరేట్ వశిష్ట సమావేశం నందు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే దేశం దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు వారు సంపాదించిన, సమకూరిన ప్రతి ఒక్క రూపాయిని ప్రణాళిక బద్ధంగా అవసరమైన మేరకు మాత్రమే ఖర్చు చేసి, పొదుపు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వృధా ఖర్చులు, ఆడంబరాలకు పోవడం వంటివి అదుపులో ఉంచుకోవాలన్నారు. వీటి కారణంగా అప్పుల పాలవడం, సహాయం చేసే వాళ్ళు ముందుకు సంఘంలో గుర్తింపుకు డబ్బు కూడా కారణంగా ఉంటుందన్నారు. మహిళలు పొదుపరులుగా ఉంటూ, పిల్లలకు కూడా పొదుపు ఆవశ్యకతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ ఖర్చు చేయవచ్చు, ఎక్కడ ఖర్చును అదుపు చేసుకోవాలి అనేది పూర్తి అవగాహన కలిగి ఉంటేనే ఆర్థికంగా బలపడగలరన్నారు. కరెంట్ బిల్లు, స్కూల్ ఫీజు, పాల బిల్లు, తదితర ఇంటి నెల వారి ఖర్చుల పట్టికను తయారు చేసుకోవడం ద్వారా ఎంతవరకు ఖర్చు పెట్టవచ్చు, ఎంత పొదుపు చేయవచ్చు అనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు. గృహ అవసరాల కోసం తీసుకునే రుణాలను కూడా సకాలంలో చెల్లించడం ద్వారా తదుపరి రుణాలకు ఇబ్బంది లేని పరిస్థితి ఉంటుందన్నారు. ఏదైనా అవసరానికి మించి అప్పు చేస్తే కొత్త ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రతి మహిళ బాధ్యతాయుతంగా పొదుపును ప్రారంభిస్తే భవిష్య మదుపుకు ఊతంగా ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 24 నుండి 28 వరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, మహిళలు పని ప్రదేశాలలో ఆర్థిక అక్షరాస్యతపై వివిధ పోటీలను నిర్వహించి ప్రథమ బహుమతికి రూ.1000/- లు, ద్వితీయ బహుమతికి రూ.700/- లు, తృతీయ బహుమతికి రూ.500/- లు అందుచేయడం జరుగుతుందని తెలిపారు. గోడ పత్రాలు ఆవిష్కరణలో డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద, పిడిడిఆర్డిఎ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పి డి డా. కె. సి హెచ్ అప్పారావు, జిల్లా టూరిజం శాఖ అధికారి కె.వెంకట అప్పారావు, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, డీఈవో ఇ. నారాయణ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కోట నందూరు హై స్కూల్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి నాటికల పోటీలలో తృతీయ బహుమతి







అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ ది 'యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ - దంటు కళాక్షేత్రం నందు జరిగిన రాష్ట్రస్థాయి నాటికల పోటీలలో 'నేరం ఎవరిది' నాటిక ప్రదర్శించిన హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు తృతియ బహుమతి సాధించారు. సమాజంలో చెడు వ్యసనాలకు బానిసలవుతున్న యువతను అటువైపుగా ప్రేరేపిస్తున్న మూల కారణాలను అన్వేషించే ఇతివృత్తంతో రక్షింపబడిన "నేరం ఎవరిది?" నాటిక ఈ విద్యా సంవత్సరంలోనే కాకినాడలోనే జరిగిన "క్రియ పిల్లల పండుగ" లో కన్సోలేషన్ బహుమతి గెలుచుకుంది. తదుపరి నిన్న జరిగిన నాటక పోటీల నుండి ఆహ్వానం అందుకొని సదరు దంటు కళాక్షేత్రం వేదికగా ప్రదర్శింపబడిన 12 నాటికలలో తృతీయ స్థానాన్ని గెలుచుకోవడమే కాకుండా "బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్" గా పదో తరగతి చదువుతున్న కే భార్గవ్ డ్రగ్ ఎడిట్ పాత్రధారిగా అభినయించిన కారణంగా బహుమతి గెలుచుకున్నాడు. బహుమతి గెలుచుకున్న ఈ నాటికను రచించి, దర్శకత్వం వహించిన కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు సి వి డి ప్రసాద్ కావడం విశేషం. పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కే నాగభూషణం గారి సహకారంతో విద్యార్థులను పోటీకి తీసుకెళ్లడం జరిగిందని, వారి కృషికి పాఠశాల చైర్మన్ చందక శ్రీను, ప్రధానోపాధ్యాయుడు ఎన్ వేణుగోపాల్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.